క్లుప్తంగా

ప్రత్యేక అలంకరణలో గోలింగేశ్వరస్వామి



బిక్కవోలు: గ్రామంలో కొలువైన గోలింగేశ్వర స్వామి సోమవారం ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఆశ్వయుజ బహుళ ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు.

దేవిన సిస్టర్స్‌కు ఎస్పీ అభినందనలు



దేవిన సిస్టర్స్‌ను అభినందిస్తున్న ఎస్పీ నరసింహ కిశోర్

రంగంపేట: మరువలేనిది మీత్యాగం అనే నినాదంలో పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా సైకత శిల్పాన్ని రూపొందించిన రంగంపేటకు చెందిన సోహిత, ధన్యత (దేవిన సిస్టర్స్)లను జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ అభినందించారు. ఈ విషయాన్ని సైకత శిల్పి దేవిన శ్రీనివాస్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఎస్పీ అభినందిచారన్నారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఆకాంక్షించారని, రంగంపేట ఎస్సై కృష్ణసాయి అందజేసిన గ్రూప్స్‌కు సంబంధించిన పుస్తకాలు బహుకరించి, శాలువాతో సత్కరించారన్నారు.

నేడు మండల సమావేశం

పెదపూడి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నామని ఎంపీడీఓ నల్లమిల్లి నరేంద్రరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ ఎంపీపీ కేతా తులసి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి వివిధశాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

పిల్లల ప్రవర్తనను గమనించాలి




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ హేమ

రంగంపేట: ఇంటి వద్ద పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.హేమ అన్నారు. ఈ మేరకు సోమవారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తేఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. సమావేశంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలకు 15 దరఖాస్తులు

బిక్కవోలు: మండలంలోని దీపావళి దుకాణాల ఏర్పాటుకు 15 దరఖాస్తులు వచ్చినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ బీఎస్‌వీవీ కృష్ణ తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ బిక్కవోలులో 3, బలభద్రపురంలో 4, తొస్సిపూడిలో 2, కొమరిపాలెంలో 6 దరఖాస్తులు వచ్చాయన్నారు.

వేణుగోపాలస్వామికి పంచామృతాభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పెదపూడి: వేండ్ర గ్రామంలోని వేణుగోపాల స్వామికి బహుళ ఏకాదశి సందర్భంగా సోమవారం పంచామృతాభిషేకం, తులసిపూజ నిర్వహించారు. ఆలయ అర్చకుడు కృష్ణమాచార్యులు, వేదపండితుడు ఖండవిల్లి హనుమంతాచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

వివాహితను కాపాడిన బొమ్మూరు పోలీసులు

రాజమహేంద్రవరం రూరల్: ఆత్మహత్య చేసుకోవడానికి ఇంటి నుంచి వచ్చేసిన వివాహితను బొమ్మూరు పోలీసులు కాపాడారు. వివరాల్లోకి వెళితే.. బొమ్మూరుకు చెందిన 22 ఏళ్ల వివాహితకు భర్తతో విభేదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకోవడానికి సోమవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వచ్చేసింది. ఈ విషయాన్ని ఇంటిలోని డైరీలో రాసింది. వెంటనే ఆమె తల్లిదండ్రులు బొమ్మూరు పోలీసులను ఆశ్రయించారు. స్పందించిన ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్, సిబ్బందితో కలిసి వివాహిత వద్ద ఉన్న ఫోన్ ఆధారంగా ఆమె పిచ్చుకలంక వద్ద ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లి ఆమెను రక్షించి తీసుకువచ్చారు. ఆమె భర్త, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు. పోలీసు సిబ్బందిని ఎస్పీ నరసింహ కిశోర్ అభినందించారు.

వెలుగుల పండగకు వేళాయె..

- దీపావళి సందడి మొదలు
- జోరుగా ప్రమిదల విక్రయాలు
- ఆకట్టుకుంటున్న కొత్త డిజైన్లు



అనపర్తిలో ప్రమిదలు కొనుగోలు చేస్తున్న యువతులు

బిక్కవోలు: పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఎంతో ఇష్టపడే దీపావళి పండగ వచ్చేస్తోంది. ఇప్పటికే పండగ సందడి మొదలైంది. దీపావళి అంటే వెలుగుల పండగ. అందరూ ఉత్సాహంగా బాణసంచా కాల్చి సందడి చేస్తారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా వేడుక చేసుకుంటారు. ఈ సందర్భంగా రకరకాల ప్రమిదల దుకాణాలు మార్కెట్‌లో ఏర్పాటు చేశారు. వివిధ రంగుల ఆకారాల్లో, చిన్న పెద్ద సైజుల్లో ఎంతో ఆకట్టుకుంటున్నాయి. సాధారణ మట్టి ప్రమిదలతో పాటు అనేక డిజైన్లలో తయారు చేసినవి ఎంత బాగున్నాయి. వాటిని కొనడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

మట్టి ప్రమిదలు

దీపావళి సందర్భంగా ఇంటి ముందు దీపాలు పెట్టడం మన సంప్రదాయం. ప్రతి ఒక్కరూ ఇల్లు దీపాల కాంతిలో మెరిసిపోతుంటుంది. ఆకాశంలో చుక్కలు నేలకు దిగివచ్చాయా అన్నట్టు ప్రతి ఊరూ కళకళలాడుతుంది. దీపాలను మట్టి ప్రమిదలలో వెలిగించడం మన సంప్రదాయం. పండగకు వారం రోజుల ముందు నుంచే వారిని వీధుల్లో తిరుగుతూ విక్రయిస్తుంటారు.

విక్రయాలు మొదలు

నియోజకవర్గంలోని అనపర్తి, బిక్కవోలు, గొల్లల మామిడాడ, రంగంపేటలో మట్టితో తయారు చేసిన వివిధ రకాల ప్రమీదలు విక్రయానికి సిద్ధం చేశారు. ఈ ఏడాది ప్రధానంగా కొబ్బరి కాయలో ఏర్పాటు చేసిన ప్రమీద ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వీటితో పాటు తులసికోట, దీపం కుందులు, మామిడి పిందెలు, ఏకాలి, పుత్తడి బొమ్మ, శివలింగ ఆకారం వంటి పింగాణితో తయారు చేసిన ప్రమిదలు అందుబాటులోకి వచ్చాయి. వీటిని రకాన్ని బట్టి డజను రూ.50 నుంచి రూ.350 వరకూ విక్రయిస్తున్నారు. సాధారణ ప్రమిదలు డజను రూ.40 పలుకుతున్నాయి.



రంగువల్లులతో ఉన్న ప్రమిదలు



కొబ్బరికాయ డిజైన్



పుత్తడి బొమ్మ ఆకారంలో..

ప్రమిదలు బాగున్నాయి



గత ఏడాది కంటే ఈసారి కొత్త రకం ప్రమిదలు కనిపిస్తున్నాయి. మంచి డిజైన్లలో ఆకట్టుకుంటున్నాయి. ఎప్పుడూ మట్టి ప్రమిదలోనే దీపాలను వెలిగిస్తాం. ఈసారి వాటితో పాటు కొత్త డిజైన్ ప్రమిదలను కూడా కొనుగోలు చేస్తున్నాను.

– వైబీఎస్ ఆచార్యులు, అనపర్తి

కొత్త డిజైన్లు



దీపావళి రోజు ప్రతి ఇంటి ముందు వెలిగించిన దీపాలను చూడటానికి రెండు కళ్లూ సరిపోవు. ఎంతో అందంగా కనిపిస్తాయి. మార్కెట్ లో కొత్త రకం ప్రమిదలు చాలా బాగున్నాయి. కొత్త డిజైన్లలో ముచ్చటగొలుపుతున్నాయి. వీటిని కొనుగోలు చేసి తీసుకువెళుతున్నాను.

– సప్పా శాంతి, కొంకుదురు

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



జి.మామిడాడలో దుకాణాల అనుమతి పత్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ సీతాపతిరావు

పెదపూడి: దీపావళి బాణసంచా దుకాణాలను నిర్వాహకులు నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దార్ పీవీ సీతాపతిరావు అన్నారు. జి.మామిడాడ, గండ్రేడు సెంటర్లలో దుకాణాల స్థలాలను, అనుమతి పత్రాలను ఆయన సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బాణసంచా దుకాణాల ఏర్పాటుకు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ చిట్టితల్లి, వీఆర్వోలు ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి

బిక్కవోలు: గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభ ద్వారా కృషి చేస్తున్నామని ఇన్‌చార్జి తహసీల్దార్ కృష్ణ అన్నారు. రంగాపురంలోని సోమవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ దాదాపు 35 సమస్యలపై దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి ఉన్న ర్యాంపు నుంచే ఉచిత ఇసుక



ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలరామకృష్ణ

సీతానగరం: ప్రభుత్వం అనుమతి ఇచ్చిన మండలంలోని ర్యాంపు నుంచి మాత్రమే ట్రాక్టర్లపై ఉచిత ఇసుకను తీసుకువెళ్లవచ్చని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు సూచించిన ర్యాంపులో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ట్రాక్టర్లపై ఇసుకను ఎక్కడికైనా తీసుకు వెళ్లవచ్చన్నారు. ఏ మండలం నుంచి ట్రాక్టరు వస్తుందో ఆ మండల తహసీల్దార్, ఆయా గ్రామాల వీఆర్వోలతో స్లిప్‌లు తీసుకురావాలన్నారు.

సమస్యల పరిష్కార వేదిక

మండల పరిషత్ కార్యాలంలో నిర్వహించిన మీ కోసం సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే బలరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై పది అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.శ్రీనివాస్, ఎంపీడీవో ఎం.భారతి, ఎస్సై డి.రామ్‌కుమార్, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ చల్లమళ్ల వెంకటలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రహదారి ఇలా.. రాకపోకలు ఎలా!

- పురుషోత్తపట్నం – సీతానగరం రోడ్డుపై రేగుతున్న దుమ్ము
- ప్రయాణానికి తీవ్ర అవస్థలు



పురుషోత్తపట్నం - రామచంద్రపురం రోడ్డులో ఎగురుతున్న దుమ్ము

సీతానగరం: పురుషోత్తపట్నం – సీతానగరం రోడ్డుపై ప్రయాణించేవారు కొత్త సమస్యతో బాధ పడుతున్నారు. రోడ్డు నుంచి విపరీతంగా దుమ్ము రేగడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముందు వెళ్లే వాహనం కనబడపోవడంతో పాటు కళ్లలో బూడిద పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంత వరకు రోడ్డుపై పడిన గోతులతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు బూడిద కారణంగా మరో సమస్య ఎదురైంది. వివరాల్లోకి వెళితే.. ఈ రోడ్డు పది కిలోమీటర్లు పంచాయతీరాజ్ ఆధీనంలో ఉంది. సీతానగరం – పురుషోత్తపట్నం ఏటిగట్టు రోడ్డును ఆనుకుని నాగరత్నం కాలనీ, సింగవరం, వంగలపూడి, రామచంద్రపురం, పురుషోత్తపట్నం గ్రామాలు ఉన్నాయి. సీతానగరం నుంచి పురుషోత్తపట్నం వరకు ఏటిగట్టు పూర్తిస్థాయిలో శిథిలమైతే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పోలవరం ప్రాజెక్ట్ మెగా కంపెనీ వారితో మాట్లాడారు. ఆ గోతులు పూడ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి మెగా కంపెనీ అంగీకరించింది.

క్వారీ బూడిద

పోలవరం ప్రాజెక్టు పనులకు క్వారీలో కంకర ఆడగా వచ్చిన బూడిదను సీతానగరం – పురుషోత్తపట్నం రోడ్డుపై పొక్లెయిన్‌తో పైపైన తవ్వి డంప్ చేశారు. దీంతో వాహనాలు రోడ్డుపై వెళ్లినప్పుడు క్వారీ బూడిద ఎగురుతోంది. ముందు వెళ్లే వాహనం కనబడనంతగా దుమ్ము రేగుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్టీసీ బస్సులు, లారీలు వెళితే వెనుక ప్రయాణిస్తున్న వాహనదారులకు నరకం కనిపిస్తోంది. గతంలో రోడ్డుపై పడిన గోతులతో ఇబ్బందులు పడిన వాహనదారులు ఇప్పుడు కొత్త సమస్యతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో సంప్రదించి రోడ్డుపై పడిన గోతుల్లో వెట్‌మిక్స్ వేయాలని కోరుతున్నారు.

పిచ్చి పాదులతో పొంచి ఉన్న ప్రమాదం

పెదపూడి: విద్యుత్ స్తంభంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌కు పిచ్చి మొక్కలు అల్లుకుపోవడంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. పెదపూడి మండలంలోని కాండ్రేగుల – శహపురం గ్రామాల మధ్యలో ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన విద్యుత్ స్తంభం ,దానికి ఓ కుండ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నాయి. ఈ రెండింటికి పిచ్చిమొక్కలు, పాదులు, తీగలు అల్లుకుపోయాయి. దీనివల్ల ప్రమాదం జరుగుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డులో నిత్యం అనేక మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పిచ్చి పాదులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



విద్యుత్ స్తంభాన్ని కమ్మేసిన తీగలు

భూ సమస్యల పరిష్కారానికే సభలు



రైతుల నుంచి ఫిర్యాదులు అందుకుంటున్న తహసీల్దార్ సుస్వాగతం

మధురపూడి: రెవెన్యూ సభల ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని కోరుకొండ తహసీల్దార్ సుస్వాగతం అన్నారు. కోటికేశవరం గ్రామంలో సోమవారం రెవెన్యూ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందించారు. మంగళవారం మధ్యాహ్నం వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రీసర్వే జిల్లా అధికారి రజనీ, మండల సర్వేయర్ సుల్తాన్ ఖాన్, కోటికేశవరం వీఆర్వో జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి



బదిలీ అయిన పోలీసు సిబ్బందిని సత్కరిస్తున్న సీఐ తదితరులు

రాజానగరం: ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది సర్వసాధారణమని, ఎక్కడైనా ప్రజల మన్నలు పొందేలా అంకితభావంతో పని చేయాలని సీఐ ఎస్పీ వీరయ్య గౌడ్ అన్నారు. స్థానిక పోలీసు స్టేషను పరిధిలో ఐదు సంవత్సరాలు పనిచేసి, వేరొక పోలీసు స్టేషన్‌కు బదిలీ అయిన ఒక ఏఎస్సై, 20 మంది కానిస్టేబుళ్లను సోమవారం ఘనంగా సత్కరించారు. వారికి నూతన యూనిఫాం అందజేసి, , శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సైలు మనోహర్, నాగార్జున, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ డి.నరసింహ కిషోర్ సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ స్మారకోత్సవాలలో భాగంగా సోమవారం జాంపేటలోని పోలీసు కన్వెన్షన్ హాల్లో కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి, కుటుంబ సభ్యులకు మెగా వైద్య శిబిరం, జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

400 మందికి వైద్య పరీక్షలు

వైద్య శిబిరంలో కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ సీఈవో, చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్ఎస్ రామరాజు, కిమ్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్వర్ణ రామ్మోహన్, జాయింట్స్ ఆర్థోపెడిక్స్ సర్జన్ డాక్టర్ ఆనంద చౌదరి, డాక్టర్ దీపక్‌తో పాటు క్యాన్సర్, యూరాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనిక్, కార్డియాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, అంకాలజీ విభాగాలకు చెందిన డాక్టర్లు సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

రక్తదాన శిబిరం

ఎన్‌టీఆర్ ట్రస్టు బ్లడ్‌బ్యాంకు, సంజీవని వలంటరీ బ్లడ్ సెంటర్ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీతో పాటు, పోలీసు సిబ్బంది, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు రక్తదానం చేశారు.

ఎల్ఐసీ ఏజెంట్ల కమీషన్లు తగ్గించడం తగదు



ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయం వద్ద మహాధర్నా చేస్తున్న రూరల్ బ్రాంచ్ ఏజెంట్లు, యూనియన్ నాయకులు

రాజమహేంద్రవరం రూరల్: ఎల్ఐసీ ఏజెంట్లకు కమీషన్ తగ్గించడం, అది కూడా ఆరేళ్లకు సర్దుబాటు చేయడం, పాలసీదారులకు ప్రవేశ వయసు కుదించడం వంటి వాటిని తక్షణం విరమించుకోవాలని లియాఫీ రాజమండ్రి డివిజన్ అధ్యక్షుడు రావుల మాధవరావు డిమాండ్ చేశారు. అఖిల భారత లియాఫీ ఇచ్చిన పిలుపు మేరకు మోరంపూడిలోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయం వద్ద రూరల్ బ్రాంచి యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల మాధవరావు మాట్లాడుతూ ఎల్ఐసీ ఏజెంట్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన తెలియజేస్తూ వస్తున్నారని, దీనిలో భాగంగా మహాధర్నా చేపట్టడం జరిగిందన్నారు. రూరల్ బ్రాంచ్ యూనియన్ అధ్యక్షుడు ఆదిమూలం సాయిబాబా మాట్లాడుతూ 1956 నుంచి ఏజెంట్లకు ఇస్తున్న కమీషన్లను పెంచకపోగా తగ్గించడమేమిటని ప్రశ్నించారు. ఖాతాదారులకు పెనుభారంగా మారిన జీఎస్టీని రద్దు చేయాలన్నారు. అనంతరం ఎల్ఐసీ మేనేజ్‌మెంట్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జీకే చంద్రశేఖర్, ఈ.రవికుమార్, వై.రామ్మోహన్, మట్టా సత్యనారాయణ, అక్కిరెడ్డి సూరిబాబు, కేఎస్ రామకృష్ణ, అమీరిశెట్టి ఏసు, ఎ.కృష్ణ పాల్గొన్నారు.

మెయిన్ బ్రాంచి వద్ద..

అఖిలభారత లియాఫీ పిలుపు మేరకు ఎల్ఐసీ ఏజెంట్లు సోమవారం రాజమహేంద్రవరంలోని మెయిన్ బ్రాంచి వద్ద ధర్నా చేశారు. అసోసియేషన్ రాజమండ్రి డివిజన్ పూర్వ కార్యదర్శి కొప్పిశెట్టి శ్రీనివాసరావు, మెయిన్ బ్రాంచి పూర్వ అధ్యక్షులు పీవీఎస్ కృష్ణారావు, మెయిన్ బ్రాంచ్ ప్రెసిడెంట్ గండిబోయిన శ్రీనివాస్, సెక్రటరీ పట్నాల శ్రీనివాస్, కోశాధికారి ముక్తవరపు సత్యసాయి బాబా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాజానగరం మండల అధికారులు

ఎంపీడీఓ	ఎస్‌జే ఝాన్సీ	96520 77166
తహసీల్దార్	ఎస్.లక్ష్మీలావణ్య	98499 03900
డిప్యూటీ తహసీల్దారు	ఎ.కుమారి	99491 00395
మండల సర్వేయర్	ఈ.అనిత	81794 14568
మండల సివిల్ సప్‌లై డిటీ	గొలుగూరి బాపిరాజు	91823 02929
మండల రీసర్వే డీటీ	బి.కాంతి	73822 86190
మండల వ్యవసాయాధికారి	ఎస్‌కే ఇమామి ఖాసిం	8331056550
మండల ఇంజినీర్	సంపత్ కుమార్	98661 35609
విద్యుత్ ఇంజినీర్	రాజానగరం సుధాకర్	94408 12623
విద్యుత్ ఇంజినీర్	సంపత్‌నగరం సత్యప్రసాద్	94408 12627
మండల విద్యాశాఖాధికారి	1 రామన్నదొర	94409 13928
మండల విద్యాశాఖాధికారి 2	జ్యోతిప్రసాద్	94401 71896
ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ	టి.నాగమణి	94408 14693
ఇందిరాక్రాంతి పథం (ఐకేపీ)	ఏపీఎం సునీత	79933 25065
గృహనిర్మాణశాఖ డీఈ	ఆర్‌వీ బాబు	70939 30566
గృహనిర్మాణశాఖ ఏఈ	ఏవీ రామారావు	70939 30478
సబ్‌రిజిస్ట్రార్ రాజానగరం	వెంకటేశ్వర్రావు	70939 21434
రాజానగరం సీఐ ఎస్పీ	వీరయ్యగౌడ్	94407 96585
రాజానగరం ఎస్‌ఐ	మనోహర్	94932 06031
బొమ్మూరు సీఐ	కాశీవిశ్వనాథ్	94407 96533

పెదపూడి మండల అధికారులు

ఎంపీడీఓ	ఎస్.నరేంద్రరెడ్డి	77020 73162
తహసీల్దార్	పీవీ సీతాపతిరావు	97014 85666
మండల వ్యవసాయశాఖాధికారి	టీవీఆర్ మణిదీప్	83310 56584
ఈఓపీఆర్డీ	ఎం.సత్యనారాయణరెడ్డి	98662 91634
మండల పశువైద్యాధికారి	సాయి కృష్ణ	87903 64946
మండల విద్యాశాఖాధికారి	సీవీవీ సత్యనారాయణ	89852 51931
సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్	కె.రామారావు	94409 04840
ఉపాధి హామీ పథకం	ఏపీఓ	70939 98257
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	గంగాధర్	91001 21151
పంచాయతీరాజ్ ఏఈ	స్వామి	98661 85105

బిక్కవోలు మండల పంచాయతీ కార్యదర్శులు

బిక్కవోలు	టి.రోజా	73869 62962
ఊలపల్లి	పి.అచ్చియ్య చౌదరి	77024 00942
పందలపాక	ఆర్.శ్రీలక్ష్మి	90141 96256
కొమరిపాలెం	పీఎస్ రామచంద్రమూర్తి	81066 62254
బలభద్రపురం	కె.సంజీవరెడ్డి	90001 50647
కొంకుదురు	కె.సత్యనారాయణరెడ్డి	96181 16185
ఆరికరేవుల	ఎం.లక్ష్మీనారాయణ	91336 09024
మెళ్లూరు	వి.సీతాపతిరావు	92905 95050
తొస్సిపూడి	డి.విజయ్ రాజు	90006 48879
కాపవరం	కె.విజయలక్ష్మి	76758 94943
రంగంపురం	జి.అశోక్ కుమార్	84988 96149
ఇలపల్లి	ఎస్.వంశీ రాఘవ	89853 57947
ఆర్ఎస్ పేట	ఎం.ఆలీ	86396 69301